
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 30 జనవరి 2025 | 12 పేజీలు

# ప్రాణం చాలా విలువైనది

## ఫస్ట్ ఎయిడ్ , సిపిఆర్‌తో ప్రాణాలను కాపాడవచ్చు

### - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆపద సమయంలో ధైర్యంతో ముందుకు వెళ్ళి ఒక ప్రాణం కాపాడితే వాళ్లు జీవితాంతం ప్రాణదాతని మర్చిపోరని మనిషి ప్రాణం చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ తో కలసి ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 74 హాట్ స్పాట్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. యాక్సిడెంట్ అయిన తరువాత చాలా మంది భయపడతారని కానీ ఆ సమయంలో ధైర్యంతో ముందుకు వెళ్ళి ఒక ప్రాణం కాపాడితే వాళ్లు జీవితాంతం మర్చిపోరని తెలియజేశారు. మనిషి ప్రాణం




చాలా విలువైనదని ఆపద సమయంలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ ట్రైనింగ్ తీసుకొని అత్యవసర సమయంలో ఉపయోగించుకోవాలని కార్యక్రమానికి వచ్చిన సోషల్ సర్వీస్ రెస్పాండ్ సభ్యులకు సూచించారు. అనంతరం బొమ్మపై కలెక్టర్‌స్వయంగా సిపిఆర్ చేశారు. ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఎస్పీ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పట్టణ సీఐ వేణుగోపాల్, డాక్టర్స్ ఆకు తోట శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ అధికారులు , సోషల్ రెస్పాండ్ సభ్యులు కొంక సత్యం, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల
- ఫిబ్రవరి 27న పోలింగ్
- మార్చి 3న ఓట్ల లెక్కింపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కరీంనగర్ ,నిజామాబాద్, మెదక్ ,అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ,కరీంనగర్ ,నిజామాబాద్, మెదక్ ,అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఖమ్మంవరంగల్,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది.ఫిబ్రవరి 3న వీటికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కానుంది.

## ఎన్నికల ప్రవర్తన నియామవళిని

# పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో



## జంతు సంరక్షణపై

# ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**

జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ను స్థాపించిందని, వీధి కుక్కలు జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు.కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క ఒకవేళ కరిస్తే వెంటనే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ,జి ప్రకారం అడవులు, సరస్సులు, నదులు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు.పెంపుడు జంతువులకు తప్పకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, వాటిని నిర్దయగా బయట వదిలి వేయవద్దని, పశువులను ఇతర జంతువులను, (మిగతా 2లో)

## మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా

# జిల్లా కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక అధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులతో తన కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, పారిశుద్ధ్య కార్మికులను ఇతర విధులకు కేటాయించరాదని ఆదేశించారు. టీఎస్ బిపాస్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్, (మిగతా 2లో)

# మాఘ మాస జాతర మానేరు తీరం జనసంద్రం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మానేరు తీరాన వెలసిన మూడు దేవాలయాల్లో మాఘ అమావాస్య జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి.భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.సిరిసిల్ల మానేరు తీరాన వెలసిన గంగమ్మ,మడేశ్వర, రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో మాఘ అమావాస్య జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.సిరిసిల్ల నడి వాగులో వెలసిన శ్రీ గంగాభవాని జాతర ఉత్సవం వైభవంగా జరిగింది నేటి ఉదయం నుంచి గంగమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.ఉదయం శివపార్వతుల విగ్రహాలను ఊరేగింపుగా మహిళలు మంగళ హారతులతో మానేరు నదిలోకి తీసుకొచ్చి





శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి రాత్రి 10 గంటల వరకు భక్తులు భారీగా తరలివచ్చి గంగాభవానిని దర్శించుకొని పునీతులయ్యారు.జాతర సందర్భం గా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికెట్లు సామ్యానాలు ఏర్పాటు చేశారు.సిరిసిల్ల గంగ భవాని అమ్మవారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సిరిసిల్ల మానేరు ఒడ్డున గల శ్రీ మడేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రజక సంఘ మహిళలు కుల పెద్దలు మడలేశ్వర స్వామిని ఊరేగింపుగా తీసుకువచ్చి దేవాలయం లో ప్రతిష్ఠించి శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు భక్తులు భారీగా తరలిరాగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు మంగళ హారతులతో తరలివచ్చి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. సిరిసిల్ల మానేరు తీరానగల రామప్ప రామలింగే శ్వర స్వామి ఆలయంలో మాఘమాస్య జాతర ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రామలింగే శ్వర స్వామి ఆలయం వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.భక్తులు భారీగా తరలివచ్చి రామలింగే శ్వర స్వామి కళ్యాణాన్ని కనులారా తిలకించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# తారు రోడ్డు నిర్మాణంకు 1.20 కోట్లు మంజూరుపై హర్షం

## - రేవంత్ రెడ్డి, సీతక్క, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం సిరిసిల్ల రహదారి మెన్ రోడ్ తెట్ట కుంట నుండి చంద్రగిరి వరకు తారు రోడ్డు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో 1.20 కోట్లు మంజూరవడంపై తెట్టకుంట, చంద్రగిరి, చిర్లవంచ గ్రామస్తులు, అర్బన్ మండలం గ్రామ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు.అర్బన్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు అర్బన్ నాయకులు, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లి కనకయ్య, వేములవాడ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎర్రం రాజు, జిల్లా కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాసరావు, ఎర్రం ఆగయ్య, వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనుకయ్య, గుర్రం విద్యాసాగర్ చంద్రగిరి గ్రామ శాఖ అధ్యక్షులు సందెల సతీష్, ఎస్కె ఇమామ్ మైనారిటీ సెల్ అధ్యక్షులు, ఏ సుదర్శన్ సీనియర్ నాయకులు, గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పండుగ ప్రదీప్,ఎర్రం సత్తయ్య, బోనాల రమేష్, వనపర్తి దేవరాజు, ఊరడి రాంరెడ్డి, గాలిపెల్లి స్వామి,మారం రాములు, షేర్ల మల్లేశం, కుర్మ రవి, బొమ్మ తిరుపతి, ముదాం శ్రీనువాస్, అంబుల చంద్రయ్య,బొడ్డు అంజయ్య, మధు, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో నిరసన

**సూర్య బోయినపల్లి**



భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ అధ్యక్షతన కాంగ్రెస్ గ్యారంటీల గారడీలో ఆరు అబద్దాలు-అరవై ఆరు మోసాలను కొనసాగిస్తూ, ప్రజా పాలన పేరుతో నయవంచన పాలన కొనసాగిస్తూ, సంక్షేమ పథకాల అమలులో తీవ్ర వైఫల్యం చెందుతున్న క్రమంలో,గ్రామ సభల పేరిట ప్రజలను త్రిశంకు స్వర్గంలో కొట్టు మిట్టాడేలా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు నిరసనగా మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పరశురామ్ మాట్లాడుతూ: జనవరి 26న రాత్రి 12 గంటలకు డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని,కానీ ఇప్పటివరకు రూపాయి కూడా పడలేదని,రుణమాఫీ, రైతుబంధు, ఇందిరమ్మ ఇండ్లు, అన్నీ బోగస్ అని పేర్కొన్నారు.కాంగ్రెసోళ్లు మళ్లీ గ్రామ సభల పేరిట ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,ఓట్ల కోసం వస్తే వారి హామీల అమలు విషయంపై నిలదీయాలని ప్రజలను కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నర్సింహ చారి, అమిరిసెట్టి గంగయ్య, సుంకపాక ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి, బ్రహ్మ ప్రసాద్, శరత్, రజినీకాంత్, సాయికుమార్, స్వామి, పర్సయ్య, తిరుపతి, అనిల్, వెంకటేశ్, ప్రసాద్, ధర్మేంద్ర, మధు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర మార్నింగ్ సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ట్రేడ్ లైసెన్స్ చెల్లించలేదని సిరిసిల్లలో చిత్రబారును మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు.సిరిసిల్లలో చిత్రబార్ సీస్ కావడంతో రాజకీయ కక్ష ఉందని పలువురు భావిస్తున్నారు.సిరిసిల్ల చిత్రబార్ ను మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ లావణ్య స్వయంగా చిత్ర బార్‌కు వచ్చి ట్రేడ్ లైసెన్స్ చెల్లించలేదని సీజ్ చేస్తున్నట్లు ప్రకటించి అందులో ఉన్న వారందరినీ బయటకు పంపి సీజ్ చేశారు.విషయం తెలుసుకున్న బార్ యజమాని జిందం చక్రపాణి అక్కడికి చేరుకొని ట్రేడ్ లైసెన్స్ కట్టకపోతే సీజ్ చేస్తారా? ఎటువంటి నోటీసు ఇవ్వకుండా సీజ్ చేయడం అన్యాయమని సీజ్ చేసే అర్హత మున్సిపాలిటీ లేదన్నారు.తమకు సమాధానం చెప్పిన తర్వాతే కమిషనర్ ఇకనుండి వెళ్లాలని భీష్మించుకుని కూర్చున్నారు.కమిషనర్ అక్కడి నుండి కదలకుండా ఆపడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కమిషనర్ ను అక్కడి నుండి కార్యాలయానికి పంపించారు.రాజకీయ కక్షతోనే తన బార్‌ను సీజ్ చేశారని, సిరిసిల్లలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడు జరగలేదని చక్రపాణి అన్నారు.



# గోరుముద్ద ప్రారంభించిన ఎంఈఓ

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం విలాసాగర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్‌లో అల్పాహారం ప్రారంభించిన మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గోరుముద్ద కార్యక్రమం పదవ తరగతి పిల్లల తల్లిదండ్రులు సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి అవకాశం వినియోగించుకొని అందరు రెగ్యులర్‌గా హాజరై టెన్ జిపిఏ సాధించి తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు మంచి పేరు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్, బోయినిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భూమయ్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ తోగరి కరుణాకర్ మానవతా దృక్పథం

## - వృద్ధుడికి అత్యవసర వేళ రక్తదానం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన పాత్రికేయుడు తొగరి కరుణాకర్ అత్యవసర సమయంలో రక్తదానం చేసి మానవతాదృక్పధం చాటుకున్నాడు. అమృత నర్సింగ్ హోంలో సుభాష్ నగర్ కీ చెందిన 70 ఏళ్ల వృద్ధుడు పోతారం బొందయ్యకు అత్యవసర నిమిత్తం ఎబి పాజిటివ్ రక్తం అవసరమైంది.ఇట్టి విషయం పాత్రికేయుడు కరుణాకర్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి, మానవతా దృక్పథంతో రక్తం అందించాడు. గతంలో గర్భిణీ స్త్రీలకు డెలివరీ సమ యంలో అత్యవసర నిమిత్తం 20 సార్లు రక్తదానం చేశాడు.యాక్సిడెంట్ కేసులు, వృద్ధులకు 17 సార్లు వివిధ ఆసుపత్రిలో పలువురికి రక్తదానం చేశాడు. ఇప్పటివరకు కరుణాకర్ 37 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచడం తన జీవిత కాలంలో 100 సార్లు రక్తదానం చేయడమే తన కర్తవ్యమని కరుణాకర్ తెలిపాడు.ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ ఆనందరెడ్డి, కరుణాకర్‌ను ప్రత్యేకంగా అభినందించాడు.

# పారమిత హెరిటేజ్ స్కూల్‌లో అంబరాన్నంటిన "స్మృతి " విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ (సి.బి.యస్.ఈ) పదవ తరగతి విద్యా ర్థుల వీడ్కోలు కార్యక్రమము స్మృతి అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ఇ ప్రసాద రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.





భవిష్యత్తులో అనేక సవాళ్ళను ఎదుర్కుంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచుకోవాలో తెలిపారు.సుమారు పద కొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను, స్వీయ క్రమశిక్షణ, నియంత్రణ ఏర్పరుచుకున్నారు అని అన్నారు.విద్యార్థులు వారి పాఠశాల విద్య ను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశా లను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు.అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం, నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమము ఆద్యంతము ఆనందభరితంగా ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా 9 వ తరగతి విద్యార్థులచే ఉత్సాహన్ని గొలిపే పలు రకాల పాటలపై చేసిన నృత్య ప్రదర్శనలు పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. జానపద, రాక్, శాస్త్రీయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభ చేకూర్చాయి.ఈ కార్య క్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, వినోద్ రావు, రష్మిత,రాకేష్, అనూకర్ రావు,వి.యు.యం. ప్రసా ద్, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రవీంద్ర పాత్రో,భవానీ,సరిత,ప్రోగ్రాం ఇంఛార్జి పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
గురువారం 30 జనవరి 2025


# అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి

### - నిర్లక్ష్యం వహిస్తే వేటు - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ - వివరాలు తెలుపని కమిషనర్, డీ ఈపై ఫైర్

**సూర్య మెట్‌పల్లి**

అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని లేనిపక్షంలో వేటు తప్పదని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియాన్ని కలెక్టర్ పరిశీలించారు. స్టేడియాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన స్టేడియంలోని గదులు, ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారం ఉండడంతో పారిశుధ్య నిర్వహణపై అసహనం వ్యక్తం చేశారు. స్టేడియం లో అసంపూర్తిగా





నిర్మాణంలో ఉన్న గదుల నిర్మాణ కాంట్రాక్టర్, శాఖ వివరాలు అడగడంతో ఏ కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టాడో, ఏ శాఖ పరిదో తెలియదని సమాధానం చెప్పడంతో మున్సిపల్ కమిషనర్ మోహన్, డిఈ నాగేశ్వరరావులను వివరాలు తెలియకుండా ఎందుకు పని చేస్తున్నారని ఇలా చేస్తే చర్యలు తప్పవని ఫైర్ అయ్యారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బిల్డింగ్‌లో ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను దరఖాస్తులను పరిశీలించారు. ప్రజ పాలన నిరంతర ప్రక్రియ కాబట్టి  సేవ కేంద్రంలో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్ల కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు డంపింగ్ యార్డ్ వైకుంఠధామంను కలెక్టర్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు. అలాగే వైకుంఠధామంలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని నీటి సదుపాయం కల్పించాలని ఆవరణలో ఉన్న వ్యర్థాలను వస్తువులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు ఉన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

### - రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యాలయంలో సమావేశమైన అనంతరం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పి.నర్సింహారావు పిలుపు మేరకు జిల్లా, డివిజన్, మండల ప్రతినిధులు ప్రధాన పోస్టు ఆఫీసుకు సైకిల్లపై వెళ్లి తమ డిమాండ్లను పోస్టు కార్డులపై రాసి ప్రధాన మంత్రి మోదీకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు పోస్ట్ బాక్సులో పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ డిమాండ్లను ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు పరిష్కరించాలని కోరారు. సీనియర్ సిటీజేన్స్ కోసం



ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్‌లో 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని, ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో వృద్ధుల కోసం వృద్ధాశ్రమాలు, సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపిన పోస్టు కార్డుల్లో కోరారు. పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,రైల్వే ఛార్జీల్లో సీనియర్ సిటీజేన్స్ కు ఆపివేసిన రాయితీలు పునరుద్ధరించాలని, తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్‌లో పెట్టి ఆమోదింప జేయాలని ప్రధాన మంత్రి మోదీని పోస్టు కార్డుల్లో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్, నాయకులు సింగం గంగాధర్, ఎం డి.ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, భీమయ్య, నారాయణ,దేవేందర్ రావు, ఇంద్రయ్య, కరుణ,విజయ లక్ష్మి, జిల్లా, డివిజన్ల, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాల బాలికల లింగ నిష్పతి సమానత్వం సాదించేల కృషి చేస్తున్నాం

### - అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల**

బాల బాలికల లింగ నిష్పతి సమానత్వం సాదించేల కృషి చేస్తున్నామని జగిత్యాల అదనపు కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లత అన్నారు. బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మిషన్ శక్తి పథకం, మహిళా సాధికారత కేంద్రం, మహిళా శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియం పాత బస్ స్టాండ్ నుండి జిల్లా కార్యాలయ సమూహం





వరకు మహిళలు, పిల్లలతో బైక్, సైకిల్ ర్యాలి నిర్వహించారు. బేటి బచావో – బేటి పడవో ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ, అందరు చట్టాలపై అవగాహనతో పాటు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను తెల్సుకొని సమానత్వంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ రంగాలలో రాణించిన బాలికలను, మహిళలను సన్మానించారు. అదేవిదంగా అదనపు కలెక్టర్ బి ఎస్ లత జిల్లా కార్యాలయ సమూహం వద్ద మొక్కలు నాటి సంతకాల కంపైన్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి నరేష్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కే. రాము, సిడిపివోలు ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి సూపరిండెంట్‌ను నియమించాలని డిఎంఈకి ఎమ్మెల్యే వినతి

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ  డిఎంఈ డాక్టర్ ఏ. నరేంద్ర కుమార్‌ను హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కలిశారు. జగిత్యాలలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం, ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల కు సూపరిండెంట్ లేకపోవడం వల్ల ఇబ్బందిగా మారిందని త్వరితగతిన జగిత్యాల హాస్పిటల్‌కు సూపరిండెంట్ నియామకం చేపట్టాలని కోరారు. వారి వెంట డిఎంఈ అకాడమిక్ శివరామ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి

**సూర్య, కోరుట్ల టౌన్**



సర్వ్ ఆఫ్ ఇండియా డిపార్ట్‌మెంట్ ద్వారా కోరుట్ల పట్టణములో నూతన మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ద్వారా అమృత్ 2.0 క్రింద సర్వేను నిర్వహిస్తున్నట్లు దీనికి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ కోరారు. పట్టణములో 48 సర్వే పాయింట్ గుర్తించా మన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, టిపిఒ ప్రవీణ్, మేనేజర్ శ్రీనివాస్, రమ్య, గోపాల్ రావు డ్రోన్ సర్వేయర్, కార్యాల య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ, మంద కృష్ణలకు పాలాభిషేకం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుదవారం కొడిమ్యాల మండల బిజెపి అద్యక్షులు బండ నరసింహ రెడ్డి ఆద్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఎంఆర్పిఎస్ అద్యక్షులు మంద కృష్ణ మాదిగ లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ కు పద్మ శ్రీ అవార్డు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. దీనికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య మల్యాల**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సందర్భంగా బుధవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షులు నలవాల సంజీవ్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, ఎమ్మార్పీఎస్ నాయకులు శనిగారపు తిరుపతి, మల్యాల ఈశ్వర్, బెజ్జంకి చిన్న దుర్గయ్య,అశోక్, దిలీప్, గంగారం పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, బాలల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరాకిగాను 5 వ తరగతి,ఇంటర్ ఎంపీసీ, బైపిసిలలో మైనార్టీలు, మైనార్టీయేతర విద్యార్థుల 6,7,8 తరగతులకు మైనార్టీల నుంచి అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం tgmreistelangana.cgg.gov.in వెబ్ సైట్‌ను సందర్శించాలని లేదా మైనారిటీ పాఠశాల కళాశాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు సందర్శించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఫిబ్రవరి 28 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7995057956, 7207998973 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

# విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుంది

## - గైర్హాజరు కార్మికులు విధులకు హాజరు కావాలి - మేనేజర్ ప్రవీణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో డిస్మిస్ కార్మికులు విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని కెకె-5 గని మేనేజర్ ప్రవీణ్ అన్నారు. మందమర్రి ఏరియా కెకె-5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని, కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అంతే కాకుండా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందని అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుంచి కార్పొరేట్ కార్యాలయం నుండి గైహాజరు సంబంధించి సర్క్యులర్ వచ్చిందని తెలిపారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మస్టర్లు ఉపరితల కార్మికులు 20 మస్టర్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గైహాజరు కార్మికులకు ప్రతి నెల కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. తరచూ విధులకు గైర్హాజరు అయి మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. దీంతో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యం తో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితి తనతో పాటుపై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పని లేకుండా విధులకు గైహాజరవుతూ అటు వారి కుటుంబాలకు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్, సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్, ఆఫీస్ సూపరిండెంట్ బుచ్చయ్య, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**

వేసవి కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టిజి ఎన్ పి డి సీఎల్ చీఫ్ ఇంజనీర్, ఎం ఆర్ టి ఇన్చార్జ్ డైరెక్టర్ అశోక్ కుమార్, టిజి ఎన్ పి డి సీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డిలు అన్నారు.పెద్దపల్లి జిల్లాలో రాబోయే వేసవి కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోడానికి సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసులో డివిజనల్ ఇంజనీర్లు ఆపరేషన్ మరియు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు ఆపరేషన్‌లతో ముఖ్య సమావేశంకు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. 33/11 కెవి సబ్ స్టేషన్‌లలో పవర్ ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీలను పి. జి సెంటర్, రామ మందిరం (గోదావరిఖని)లలో 5ఎం వి ఏ నుండి 8 ఎం వి ఏ లుగా, రేగడిమద్దికుంట, రాగినేడు, నాగారం మరియు కన్నాలలో అదనపు 5ఎం వి ఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌లను పెడుతున్నట్లు డైరెక్టర్ తెలిపారు. వినియోగదారులకు వచ్చే వేసవి కాలంలో కరంటు పోకుండా ఫ్యూజులు పోకుండా అందరికి 24గం. కరెంటు అందుబాటులో ఉండుటకు ముఖ్య పట్టణాలైన గోదావరిఖని, రామగుండం, మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్‌లలో 186 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల స్థానంలో అదనపు ట్రాన్స్ ఫార్మలను ప్రతిపా దించడం జరిగిందని, వాటిలో ఇప్పటి వరకు 11 ట్రాన్స్ ఫార్మర్లను పెట్టి చార్జ్ చేసినట్లు నోడల్ ఆఫీసర్ శ్రీ అశోక్ కుమార్ తెలియజేసారు. మిగిలినవాటిని మార్చి మాసాంతరం వరకు ట్రాన్స్ ఫార్మర్‌లు పెట్టనున్నట్లు, వచ్చే వేసవి కాలంలో నిరంతరాయంగా కరంటు పోకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, వాటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొన్ని చోట్ల 2 ఫీడర్లకు కలిపి ఒకే బ్రేకర్ ఉన్నట్లు, వాటిని గుర్తించామని, వాటి స్థానంలో ప్రత్యేకంగా ప్రతి ఫీడర్‌కు ఒక బ్రేకర్ ఉండేటట్లు మొత్తం 14 బ్రేకర్‌లను సబ్ స్టేషన్లలో పెడుతున్నట్లు డైరెక్టర్ తెలిపారు. 33/11 కెవి సబ్ స్టేషన్లకు అన్నింటికి 33 కెవి లైన్ ప్రత్యామ్నాయం ఉండాలని, ఎప్పుడైనా 33 కెవి లైన్ బ్రేక్ డౌన్ అయిన పక్షంలో వెంటనే కరంటు తీసుకొనుటకై కొత్తగా 15 లైనులను ప్రతిపాదించినట్లు, వాటిలో 3 పనులు పూర్తయినట్లు, మిగిలిన వాటిని మార్చిలోపు పూర్తిచేస్తామని, వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నిరంతర కరంటు వచ్చే వేసవికాలంలో ఉండేటట్లు చూస్తామని, దాని కోసం పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఇంజనీర్లు, స్టాఫ్, కాంట్రాక్టర్లు అందరు కలసి నిరంతరం కష్టపడి పనిచేస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఈ మాధవ రావు, రవి (డి ఈ టెక్నికల్), తిరుపతి (డి ఈ/ఆపరేషన్), ప్రభాకర్ (డి ఈ/ఆపరేషన్) లు, సుగుణయ్య (ఏ డి ఈ/కమర్షియల్), అన్నపూర్ణ (ఏ డి ఈ టెక్నికల్), మిగిలిన ఆపరేష, టెక్నికల్‌లు పాల్గొన్నారు.

## రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహణ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు, 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించే 39 మంది దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు, టెరిజీయంకు మరో ఇద్దరిని సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్, సమ్మయ్య, నర్సింగ్ అధికారి షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లో మౌని అమావాస్య సందర్భంగా కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో మనీషా మనోజ్ కుమార్ సహకారంతో కూలి పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి అన్నప్రసాదా వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ విజయలక్ష్మి నిఖిల్ పాల్గొనడం జరిగింది.

## పేదలకు అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న సింగరేణి యువ బలగం ప్రతినిధి బుడిగే క్రాంతి గౌతమి పెళ్లి రోజు సందర్భంగా సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో దినసరి కూలి పనిచేసుకుంటూ ఫిల్టర్ బెడ్ దగ్గర జీవనం కొనసాగిస్తున్న వారికి భోజనం పాకెట్స్‌లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ఇంట్లో సంతోషకరమైన పెళ్లి రోజు ఇలా పేద వారికి ఒక పూట భోజనం పెట్టడం చాలా ఆనందం ఇచ్చిందని, తమ ఇండ్లలో జరిగే శుభకార్యాలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఎదుటివారికి సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి ఎక్కడ దొరకదని, మీరు కూడా మీ ఇంట్లో జరిగే సంతోషకరమైన సమయంలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని ఉండి వీలు కాకపోతే మీరు నెలకు వంద పేదలకు అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం టీంను సంప్రదించినట్లయితే మీ తరపున మేమే అన్ని ఏర్పాటు చేసి ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, యువ బలగం ప్రతినిధులు మోతుకూరి రాజు, కట్ల రవి కుమార్, గుండ జ్యోతి, తాటి సువర్ణ, కొమకుల లత, గుళ్ళ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1 ప్రాజెక్ట్ ను సందర్శించిన ఎన్విరాన్మెంట్ జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు బుధవారం ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పర్యటించారు. పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పర్యటించిన సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ కార్యాలయం నందు ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ వారిని సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు రామగుండం-1,2,3 మరియు భూపాలపల్లి ఏరియాల పర్యావరణ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్ర పర్యావరణ విభాగం వారి నిబంధనలు, విధి విధానాలు, సూచనలకు అనుగుణంగా అన్ని ఏరియాల్లో తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, యాక్టింగ్ మేనేజర్ శ్రీనివాసరావు, సిహెచ్‌పి ఇంచార్జీ ఎస్ఈ (ఈ&ఎం) గవ్వల శ్రీనివాస్, పర్యావరణ అధికారి కిషన్, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి, కాలరీ ఇంజనీర్ జిఎస్ నజీర్ అహ్మెద్, సెక్షన్ ఇంచార్జీ జివి సత్యనారాయణ, ఇతర అధికారులు కోటయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

**- దుగ్యాల ప్రదీప్ కుమార్**

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో పెద్దపల్లి అసెంబ్లీలో మండల అధ్యక్షులు ముఖ్య నాయకుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రిపరేషన్ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని చెప్పి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 రోజున గ్యారెంటీలు అమలు చేస్తానని ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయడం లేదు. ఇవన్నీ అమలు కావాలంటే కాంగ్రెస్ గుణపాఠం చెప్పాలంటే త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డినీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని పెద్దపల్లి నియోజకవర్గం లో అన్ని మండల నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు పింజర్ల రాకేష్, వేల్పుల రమేష్, కూకట్ల నాగరాజ్, కారంగుల శ్రీనివాస్, సిరివెరి సంపత్, కొప్పుల మహేష్, కందుల శ్రీనివాస్, ఈర్ల శంకర్, కావేటి రాజగోపాల్, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, రాజన్న పటేల్ వొల్లె తిరుపతి ఉప్పు కిరణ్, ముంజ రాజేంద్రప్రసాద్,గుడ్ల సతీష్, మాటూరి లత, ఉమేష్ వేణు కలువల శ్రీనివాస్ రెడ్డి, రాజ గౌడు, చిలుక తిరుపతి, అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కళాకారుడిగా మహమ్మద్ రజాక్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గాయకులు ఎండి రజాక్‌ను న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్ వారి ద్వారా అవార్డు ప్రధానం చేశారు. గత సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన గాన కోకిల పోటీలో పాల్గొని అమ్మ అనే పాటను పాడిన గాయకులు రజాక్‌ను సన్మానించి మెమొంటో అంద జేశారు. గత కొన్ని రోజులుగా ఎండి రజాక్ కళారంగానికి చేస్తున్న సేవలను గుర్తించి అదే విధంగా తాను పాడిన పాటకు ముగ్ధులైన నిర్వా హకులు ఉత్తమ కళాకారుడిగా అవార్డు ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఈ అవార్డు ప్రధానంతో మరింత కళా రంగానికి సేవ చేయాలనే బాధ్యతను పెంచిందన్నారు. తన కలను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన నిర్వాహకులకు కళాకారుడు రజాక్ కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ కళాకారుడు గడ్డం రాజ మౌళి, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్థర్ సామెల్, సోషల్ వర్కర్ ప్రముఖ రచయిత గాయకుడు ఎండి పక్రోద్దీన్,కెవివివి ట్రస్టు చైర్మన్ డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్‌ల చేతుల మీదుగా అవార్డు మేమెంటో అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాజాక్ తన మనోభావాన్ని తెలిపారు. మండల వాసి ఎండి రాజాక్ కళాకారునికి అవార్డు రావడం పట్ల పలువురు కళాకా రులు అభినందనలు తెలిపారు.

### దేశంలో ఎక్కడా లేని విధంగా

# మేయర్ టాక్స్ విధించిన ఘనత మాజీ మేయర్ సునీల్ రావుది

**- స్మార్ట్ సిటీ పేరుమీద స్మార్ట్‌గా దోపిడీ చేసిన మాజీ మేయర్**

**- మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశంలో ఎక్కడా లేనివిధంగా మేయర్ టాక్స్ విధించిన ఘనత మాజీ మేయర్ సునీల్ రావుది. స్మార్ట్ సిటీ పేరుమీద స్మార్ట్ గా దోపిడీ చేసిన ఘనత మాజీ మేయర్ సునీల్ రావుకు దక్కుతుందని మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ అన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను ఏ పార్టీలో ఉన్న అవినీతిపై పోరాడుతూనే ఉంటా. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పైసలు లేనిదే ఫైలు కదలదు, కార్పొరేషన్‌ను అవినీతి కంపుమయంగా సునీల్ రావు తయారు చేసినాడని అన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రి సమక్షంలో నేను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అవినీతిపై పోరాటం చేయమని చెప్పడం జరిగింది.ఐదు సంవత్సరాల కాలంలో కరీంనగర్ కార్పొరేషన్ లో అడ్డగోలు అవినీతి జరిగింది జంక్షన్లు, సమీకృత మార్కెట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు లాంటి వాటితో పాటు వివిధ పనుల్లో అడ్డగోలు అవినీతి జరిగింది.ఒకే ఒక్కడు అవినీతి అనకొండ అయిన మాజీ మేయర్ సునీల్ రావు పదవి కాలం ముగియడం



తో మున్సిపల్ కార్పొరేషన్‌కు పట్టిన శని విరగడయింది అని అన్నారు.కుంభమేళా నుండి తీసుకువచ్చిన పవిత్రమైన గంగానీళ్లతో కార్పొరేషన్ శుద్ధి చేయడం జరిగింది. ఎక్కడైనా ఇంటి టాక్స్, నల్లా టాక్స్ ఉండేది కానీ మన దగ్గర మాత్రం (ఎం టాక్స్) అంటే మేయర్ టాక్స్ పెట్టిండు, మొదట అతనికి టాక్స్ కట్టిన తర్వాతనే కార్యాలయంలో టాక్స్ కట్టాలి. మాజీ మేయర్ తన సొంత మనుషులను ఏర్పాటు చేసుకొని రోజు పొద్దున్నే నాలుగు దిక్కుల తిప్పుతాడు ఎక్కడ ఎవరు ఇల్లు, అపార్ట్మెంట్ కట్టుకుంటున్నారు తెలుసుకొని (ఎం టాక్స్) మేయర్ టాక్స్ వసూలు చేసుకుని వస్తారు అని అన్నారు. స్మార్ట్ సిటీ లో అవినీతి జరిగిందంటూ మాజీ మేయరే స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిండు, ఐదు సంవత్సరాలు మేయర్‌గా ఉన్నప్పుడు ఎందుకు ఫిర్యాదు చెయ్యలే? దొంగే దొంగ అన్న విధంగా ఉందనీ ఆరోపించారు.బి ఆర్ ఎస్ నుండి వచ్చే మాజీ కార్పొరేటర్ల మీద భూకబ్జా కేసులు ఉంటే మేము తీసుకోబోమని చెప్పిన బండి సంజయ్ అసలు అవినీతి కొండ కబ్జాదారుడైన సునీల్ రావుకు కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారని అన్నారు.మాజీ మేయర్ సునీల్ రావు నిన్ను జైలుకు పంపడం మాత్రం ఖాయం. నీ కుంభకోణాలన్నీ బయటకు తీసినం. నీవు మేయర్ కాక ముందు నీ ఆస్తులు ఎంత ఈరోజు నీ ఆస్తులు ఎంత బయట పెట్టు, ఏడు కోట్ల రూపాయల విలువైన అద్దాలమేడ కట్టుకున్నది ప్రజల సొమ్ముతో కాదా? ఇదేకాక నగర ప్రజల రక్తం తాగి అమెరికాలో కూడా ఇల్లు కట్టుకుంటివి అని అన్నారు.ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజావాణికి వెళ్లి ఫిర్యాదు చేయలేదు, ఇప్పుడు నీ మీద ఫిర్యాదులు చేయడానికి ప్రజావాణి ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు అని అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు ఆరిఫ్, పడిశెట్టి భూమయ్య, ఉమాపతి, రోళ్ళ సతీష్, అమీర్, కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ కన్‌స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ నూతన కమిటీ నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్)అనుబంధ సంఘమైన తెలంగాణ కన్‌స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. తదనంతరం నూతన కార్యవర్గాన్ని, రాష్ట్ర కమిటీని బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి తూర్పు రామ్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యవర్గంలో కరీంనగర్ చెందిన కర్ణకంటి సత్యం కితెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా మొగిలిపాలెం తిరుపతి నియామకమయ్యారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని, బిఎంఎస్ బలోపేతానికి,కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## మంత్రి బండి సంజయ్ ఫ్లెక్సీ దహనం

**సూర్య, హుజురాబాద్**



ప్రజాయుద్ధనౌక గద్దర్ పద్మశ్రీ అవార్డుపై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫ్లెక్సీ ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఎంతో కృషి చేశారని, తన పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్యవంతులు చేశారని అన్నారు. గద్దర్ చేసిన కృషిని తెలియని కేంద్రమంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, అరుణ్, సందీప్, పంజాల రాజు గౌడ్, బండ నవీన్, చిట్యాల రేవంత్, శనిగరపు తరుణ్, గాలిబు నరేష్, నాగరాజు, టేకుల శ్రావణ్, సాయి, అజయ్, రవితేజ, బన్ని, సాయి, అజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అవన్నీ శాశ్వతమైనవే

**- వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ.**

**- దుర్గాభవానీ అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం**

**- ఘనంగా ప్రారంభమైన శైశిర నవరాత్రోత్సవాలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాత్రింబగళ్లు, ఉదయ సాయంత్రాలు, శిశిర వసంతాలు కాలచక్రంలో భాగంగా వస్తూ పోతూంటాయని ఇవన్నీ శాశ్వతంగా ఉండేవే అయినప్పటికి కనబడుతూ, కనుమరుగవుతూ ఉండటం వల్ల తాత్కాలికమైన వాటిలా అనిపిస్తాయని నగునూర్ శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ పేర్కొన్నారు. మాఘ మాసం సందర్భంగా బుధవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో శైశిర నవరాత్రోత్సవాలలో ఘనంగా ప్రారంభమై నాయి. శ్రీ దుర్గాభవాని అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం. మహా హారతి, విశేష పూజలు, ధ్వజారోహణ కార్యక్రమాలను ఆయన నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తూ యవ్వనం, జీవితం, ఐశ్వర్యం, మనసు, నీడ, ప్రేమలు తాత్కాలికమైనవైనా శాశ్వతమైన వాటిలా కనబడుతు వాటిపై మమకారం పెంచుకోవడం మనిషి సహజగు ణమన్నారు. యవ్వనం జీవిత దశల్లో ప్రధానమైనదని, కీలకఘట్టాలను నిర్వర్తించే వయసు, సంపాదించే సత్తా, బలిమి, బింకం వాటికి తగ్గ పొగరు ఉండే ప్రాయమన్నారు. రాశిపోసిన బియ్యంలో చెయ్యి పెట్టినవారికి పిడికెడు బియ్యమే దక్కినట్లు ఎవరికైన యోగమున్నంత వరకే ఏదైనా దక్కుతుంద న్నారు. స్వతంత్ర ప్రతిపత్తి లేని నీడను నమ్ముకోవడం కన్నా శాశ్వతుడైన భగవంతుడి నమ్ముకుని ఆయన నీడలో చేరడం శ్రేష్ఠమన్నారు. ఈ పూజ ల్లో ఆలయ ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



రెండవ విడత దళిత బంధు విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకరించినందుకు బుధవారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రణవ్ బాబుల ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చల్లూరి రాహుల్, టేకుల శ్రావణ్, ప్రతాప నాగరాజు, మిడిదొడ్డి రాజు, బండ నవీన్, ఆలేటి సుశీల, యేముల పుష్పలత, సిగ లత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి వివేకానంద విద్యార్థుల ఎంపిక

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సార్వ లావణ్య కక్కెర్ల సాయిరాం జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కళాశాల నుండి ఒక ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎంపీకవడం సర్వసాధారణం కానీ ఈ సంవత్సరం మా ఎన్ఎస్ఎస్ యూనిట్స్ నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక అవ్వడం గర్వకారణం అని, ఇది మా యొక్క వాలంటీర్స్ నియమ నిబద్ధత, అంకితభావాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థులందరికీ వచ్చే నెల 11 ఫిబ్రవరి నుండి 17 ఫిబ్రవరి వరకు జాతీయ సమైక్యత శిబిరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్సును కళాశాల కరస్పాండెంట్ వి. ఆగం రావు ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్,బి.మహేష్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## 6వ వార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో డ్రైనేజ్,సిసి రోడ్లు, వీధి దీపాలు సరిగా లేకపోవడం వలన వార్డ్ ప్రజలు పలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అంబెడ్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్ మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు.అలాగే మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన వార్డ్ ప్రజలు దోమల బెడదతో అనారోగ్యల పాలవుతున్నారని విజ్ఞప్తి చేశారు.అభివృద్ధికీ వేసిన శిలాఫలకాలు కూడా శిథిలావస్థలో ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధానకార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి అజయ్ బాబు, చిట్టిపాక విక్రమ్, పాలూరి లిఖిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దరన్న జయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఈనెల 31న గద్దరన్న జయంతిని పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో గణేష్ కళాబృందం వారిచే గద్దరన్న జయంతి సభ, గద్దరన్న అవార్డు-2025 నిర్వహిస్తున్నారు. బుధవారం మామిడాలపల్లి, చల్లూరు గ్రామాలలో గద్దరన్న జయంతి సభ పోస్టర్‌ను మామిడాలపల్లి మాజీ ఎంపిటిసి పుల్లారెడ్డి, మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, చల్లూరు మాజీ ఎంపిటిసి తాండ్ర శంకర్, మాజీ ఉప సర్పంచ్ గూడెపు సమ్మయ్యల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, శ్రీరామోజ్ చంద్రమౌళి, డాక్టర్ శ్రీనివాస్, గుండేడి సుధాకర్, గుండేటి మహేష్, కనుకం వెంకటస్వామి, మంథెన లక్ష్మినారాయణ, రామిడి తిరుపతి రెడ్డి, పల్లెర్ల కిరణ్ గుప్తా, కొలిపాక శ్రీనివాస్, గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, దరిపల్లి మురళి, గంధం నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన డాక్టర్ లక్ష్మీప్రసన్నకు సన్మానం

**- నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య -చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ పల్లె దావఖాన డాక్టర్ కే.లక్ష్మీ ప్రసన్నకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ విధుల్లో ప్రజల మన్ననలను పొందినప్పుడే తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కొండి సప్త ఋషి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, ఠాకూర్ దిలీప్ సింగ్, ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్లు సుంకే కల్పన, గొట్టే కవిత, పిల్లి స్వరూప తదితరులు ఉన్నారు.

# ఆనాటి వాటాదారులు ఈనాడు ఒక్క పార్టీ అయ్యారు

**- అవినీతి, అక్రమాల్లో బీజేపి, బిఆరేస్ ఒక్కటే.. - వందల కోట్ల దోపిడీలో బండి సంజయ్ భాగస్వామ్యం ఎంత**

**- సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల అవినీతి అక్రమాలు వాళ్ళే స్వయంగా బట్టబయలు చేశారని ఆనాటి వాటాదారులు బండి సంజయ్ కుమార్,మాజీ మేయర్ సునీల్ రావు ఒక్కటై ఒక్క పార్టీ అయ్యారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.పదేళ్లు బిఆరేస్, బిజెపితో అంటగాగి రెండు పార్టీలు కలిసి దోపిడీకి పాల్పడ్డాయని తాము ఆనాడు చేసిన చేసిన ఆందోళనలు, విమర్శలు నేడు వాస్తవాలని వాళ్ళే ఒప్పుకుంటున్నారు నరేందర్ రెడ్డి అన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు జరిగాయని గతంలో సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేకసార్లు కార్యక్రమాలు చేపట్టాం ఇందుకు మీడియానే సాక్ష్యం అని స్మార్ట్ సిటీ పనుల నాణ్యతపై ఆశాస్త్రీయ పనులపై చేసిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు. మాజీ మేయర్ సునీల్ రావుతో కలసి దోపిడీకి పాల్పడ్డ ఆనాటి ఎంపీ,



ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేడు ఒకే పార్టీగా కలవడం ఇది ముందే ఊహించిందే అని ఎప్పటినుండో వల్ల చీకటి ఒప్పందంలో భాగమే ఇది అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఐలాండ్, పార్కుల అభివృద్ధి పనుల్లో భారీ దోపిడి..క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా స్మార్ట్ సిటీ అవినీతి అక్రమాలను ఎండగట్టిన సిటీ కాంగ్రెస్ ఎప్పుడో వీరి చీకటి ఒప్పందాలను బయట పెట్టిందని నరేందర్ రెడ్డి అన్నారు.డంపింగ్ యార్డ్ కు రూ. 16 కోట్ల కేటాయిం చుతే 16 గంటలు కూడా పని చేయలేదని ఆనాడు వాస్తవాలు మాట్లాడితే, టిఆర్ఎస్ కార్పోరేటర్లు సునీల్ రావుకు మద్దతుగా, తనపై విమర్శలు చేసింది వాస్తవం కాదా... ఏది ఏమైనా నేడు స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఒప్పుకున్న బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు. స్మార్ట్ పనుల అక్రమాలపై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒప్పుకోవడం చూస్తే అవినీతి అక్రమాల్లో బిజెపి బీఆర్ఎస్ ఒక్కటే అని స్పష్టమౌతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నీతి నిజాయితీతో పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని స్పష్టమౌతుందనీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ తో గెలువబోతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సమావేశం గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, శ్రవణ్ నాయక్, తమ్మడి ఎజ్రా, జీడీ రమేష్, కుర్ర పోచయా, దన్న సింగ్,అస్తపురం రమేష్, మహేష్, మెతుకు కాంతయ్యా,మేరాజ్,షైనషా, భారీ, బషీర్, ఖలీల్, జమీల్, ఆశ్రఫ్, ఇమ్రాన్, షబానా,కవిత, మహాలక్ష్మి,పద్మ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్న ఎంఐఎం పార్టీదే సూపర్ పవర్

**- తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకున్న ఘనత అసదుద్దీన్ ఓవైసీదే**

**- కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం - నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పిలుపు**

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఎంఐఎం పార్టీదే మాత్రమే సూపర్ పవర్ అని, ఎంఐఎం మద్దతు లేనిదే ఆకు కూడా కదలదని, రాష్ట్ర రాజకీయాల్లో ఎంఐఎం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని నాంపల్లి ఎమ్మెల్యే, యూత్ ఐకాన్ మాజీద్ హుస్సేన్ అన్నారు. నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీద్ హుస్సేన్ మాట్లాడారు. మత విద్వేషాలను రగిలించే బిజెపి నాయకులు పార్లమెంటుకు వెళ్లారు. కావచ్చు కానీ నేటికి అసెంబ్లీలో అడుగు పెట్టలేదని గుర్తు చేశారు. ఈ దేశం అందరిదని ఈ దేశంలో అందరికీ సర్వసమాన హక్కులు ఉన్నాయని, బిజెపి, ఆర్ఎస్ఎస్ మాత్రం విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా కులాల ప్రాతిపదికన, మతాల ప్రాతిపదికన ప్రజల మధ్య వైశామ్యాలు రగిలించే పనిలో నిమగ్నమైందన్నారు. ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దేశవ్యాప్తంగా దళిత ముస్లింల అభ్యున్నతి కోసం బడుగు బలహీన వర్గాల గొంతుకగా పార్లమెంట్ వేదికగా పోరాడు



తున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఏ మూలకు ఎలాంటి అన్యాయం జరిగిన పేదల పక్షాన పార్లమెంట్లో అధికార పక్షాన్ని నిలదీసిన దమ్మున్న నాయకుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అని పేర్కొన్నారు. అందుకే ఎంఐఎం పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు నమ్ముతూ పార్టీని ఆదరిస్తున్నారని చెప్పారు. గత రెండు దఫాలుగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపిని మట్టి కరిపించిన దమ్ము ధైర్యం ఎంఐఎంకే ఉందన్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 25స్థానాల్లో ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతుందని, కనీసం 20స్థానాల్లో విజయం సాధించి మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. 2028 రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. పేదల అభ్యున్నతి కోసం, దళిత, ముస్లిం, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సమాజ హితం కోసం ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో ఎంఐఎం పార్టీ బలోపేతం కోసం, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఏ పార్టీ నాయకుడైన ఎంఐఎం పార్టీలో చేరవచ్చు అని అన్నారు. ఎంఐఎం పార్టీ తలుపులు అందరి కోసం తెరిచి ఉన్నాయని ప్రకటించారు. ఎంఐఎం పార్టీలో నిబద్ధత కలిగిన వ్యక్తులకు, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే యువకులకు ఎంఐఎం పార్టీలో ఎప్పుడు తలుపులు తెరిచి ఉంటాయని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కోరుకున్న వారిని టికెట్లు కేటాయిస్తామన్నారు. ఆయా డివిజన్లో మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే కార్పొరేటర్ టికెట్ల కేటాయింపు ఉంటుంది అన్నారు.

## బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలను సహించం

**- మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ హెచ్చరిక**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**సూర్య గన్నేరువరం**



కేంద్ర హోమ్ సహాయమంత్రి బండి సంజయ్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను గన్నేరువరం మండల బీజేపీ అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం బీజేపీ నేతలతో కలిసి మండల కేంద్రంలో ఆయన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత గద్దర్ తన జీవితమంతా ప్రజలను రెచ్చగొట్టే పాటలను పాడారు అని అన్నారు. మంది పిల్లలను రెచ్చగొట్టి అడవి బాట పట్టించిన ఆయన తనపిల్లలను మాత్రం అమెరికాలో చదివించారని నికేశ్ మండిపడ్డారు. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం పనిచేసిన బీజేపీ కార్యకర్తలను హతమార్చిన గద్దర్ కు పద్మశ్రీ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు బండి సంజయ్ బొమ్మను దగ్ధం చేయడాన్ని నికేశ్ తీవ్రంగా ఖండించారు. బీజేపీ నాయకుల జోలికోతే ఖబర్దర్ అని ఆయన హెచ్చరించారు. బండి సంజయ్ పేరు వింటేనే కాంగ్రెస్ నేతలు ఉలిక్కిపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే బండి సంజయ్‌తో అభివృద్ధిలో పోటీ పడాలని, అభివృద్ధికి నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తమను విమర్శించండం మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని తిప్పర్తి నికేశ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విలాసాగర్ రామచంద్రం, ఆటికం రామచంద్రం, కాంతలా శ్రీనివాసరెడ్డి, బండి తిరుపతి, బీజేవైయం జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ కూన మహేష్, నరసింహ స్వామి, బొమ్మాడి సురేందర్ రెడ్డి, గుంటుక లక్ష్మీపతి, అనుమండ్ల సతీష్, కుర్ర హరీష్, వినేయ్ కరుణాకర్, బోయిని హరీష్, శివ, అజేయ్, హరీష్, మహేందర్, సతీష్, కూన ప్రశాంత్, నవీన్ రాకేష్, అబిలాష్, సంతోష్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుమస్తాల సంఘం అధ్యక్షుడిగా వీర్ల రమేష్

**సూర్య జమ్మికుంట**

గౌరవ అధ్యక్షుడు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట గుమస్తా సంఘం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో వీర్ల రమేష్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొ న్నారు.ముఖ్య సలహాదారుడుగా పోశాల వెంకన్న,ఉపాధ్యక్షులు పొనగంటి సురేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుర్రం నవీన్ కుమార్, కార్యదర్శి గజ్జి గోపి, కోశాధికారి ఎండి సజ్జత్ పాషా, కార్యవర్గ సభ్యులు మహేష్, శ్రీనివా స్‌లను ఎన్నుకొన్నారు.కార్యక్రమంలో అడితి దారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## 48 డివిజన్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరే టర్ దురిశెట్టి అనూప్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.48 డివిజన్లో జరిగిన ఈ కార్యక్రమానికి తాజా మాజీ మేయర్ సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. కరీంనగర్ పట్టణం పరిశుభ్రతకు మారుపేరుగా నిలుస్తుందని, దీనికి ప్రధాన కారణం పారిశుద్ధ్య కార్మికులేనన్నారు. 48వ డివిజన్ పరిధిలో విధులు నిర్వహించిన పారిశుధ్య కార్మికులను కార్పొరేటర్ అనుప్ వారి సేవలను గుర్తుంచుకొని సన్మానించి, అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

## డిటిఎఫ్ అధ్యక్షునిగా వేణుమాధవ్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట బాలుర హైస్కూల్‌లో డీటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశము జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు ఏభూషి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి హాజరై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని, ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వ ఉద్యోగులు పని చేయకపోతే పరిపాలన కొనసాగదని, ఉద్యోగ ఉపాధ్యాయుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని,వెంటనే పెండింగ్లో ఉన్న 5, డిఏలను విడుదల చేయాలని, అలాగే పి ఆర్ సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జమ్మికుంట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా బి.వేణుమాధవ్,ప్రధాన కార్యదర్శిగా వి.రాజేందర్,ఉపాధ్యక్షులుగా పి.చంద్రశేఖర్, సంపత్, రాగిణి, కే. వెంకట్ రెడ్డి,కార్యదర్శులుగా టీ.హరీష్ కుమార్, జె.వేణుగోపాల్, డి. దేవేందర్, ఏ.తిరుపతి, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సంపత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా వాసుదేవ రెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**



సిపిఎం పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా కరీంనగర్ పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఎన్నికయ్యారు. ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఐదుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లాకు అవకాశం కల్పించడం పట్ల జిల్లా నాయకత్వం హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు.

## ఫర్టిలైజర్ షాప్ డీలర్లకు అవగాహన

**సూర్య చొప్పదండి**



చొప్పదండి రైతు వేదికలో భారత సుస్థిర వ్యవసాయం సంస్థ (బీసీఐ).వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్)వారు చొప్పదండీ, జులపల్లి మండల ఎరువుల,పురుగు మందుల డీలర్స్‌కి నిషేధిత పురుగు మందుల పైన అవగాహన కల్పించారు.సమగ్ర భూ సంరక్షణ, సహజ జీవవసాల సంరక్షణ,పురుగు మందు డీలర్స్‌కు అత్యంత విష పురుగు మందులు, రెండు రకాల పురుగు మందులు వాడటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ప్రియాదర్శిని, పియుఎం నిఖిత, ఏపీయుఎం మాధవి, ఏపీయుఎం రామారావు,వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ యొక్క కార్యాలయాన్ని గంగాజలంతో శుద్ధి

**- పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ నగరపాలక సంస్థను పరిపాలించినటువంటి బిఆర్ఎస్ పాలన అవినీతి కంపుతో నిండిపోయింది. నిన్నటితో పాలన ముగిసిన సందర్భంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ యొక్క కార్యాలయాన్ని గంగాజలంతో శుద్ధి చేయడం జరిగిందని పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.గత ఐదు సంవత్సరాలు మున్సిపల్ కార్పొరేషన్ దోపిడి, అవినీతి కంపుతో నిండిపోయింది బిఆర్ఎస్ నాయకులు దొంగే దొంగ అన్నట్టు బజారుకెక్కి నువ్వు దొంగ నువ్వు దొంగ అని విమర్శించుకుంటున్నారు. బి ఆర్ ఎస్, బిజెపి రెండు దొంగ పార్టీలు, రాబోయే కాలంలో అవినీతి పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీ జెండాను మున్సిపల్ కార్పొరేషన్ పై ఎగురవేస్తామని అన్నారు.

# నిర్మాణాత్మక సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించిన ఏఐటియుసి

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై బుధవారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ప్రతిని ధులు ఏరియా ఉన్నతాధికారులతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఈ మేరకు ఇక్కడి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఎస్ఓటు జీఎం గోపాల్ సింగ్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం జరిగినది. గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పరిష్కారాలు, ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఎస్ఓటు జీఎం హామీ ఇచ్చారు. సెటిలింగ్-ఇన్ అలవెన్స్ కు సంబంధించి 32కిలో మీటర్ల పైగా దూరం ఉంటే నీ చెల్లిస్తున్నారని, 32 కిలోమీటర్ల లోపు దూరం ఉన్నవారికి కూడా చెల్లించాలని ఏఐటీయుసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎక్స్ ఫ్లోరేషన్ డిపార్ట్మెంట్ లో బిట్ షార్పనర్ యాక్టింగ్ చేస్తున్నవారికి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. మ్యూచువల్ క్వార్టర్స్ అలాట్ మెంట్ కోసం దరఖాస్తు చేసుకుంటే 5 సంవత్సరాల కాల పరిమితి నిబంధన వల్ల చాలా మంది కార్మికులు నష్టపోతున్నారని, అట్టి నిబంధనను ఎత్తివేసి రెండు సంవత్సరాల కాలపరిమితి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జెడికె-1



ఇంక్లయిన్‌లో సర్ఫేస్ నుంచి 4 1/2 లెవెల్ వరకు రూఫ్ కు సపోర్ట్ చేసిన గాడర్స్ అన్ని తుప్పు పట్టి ఉన్నాయని, రక్షణ చర్యల్లో భాగంగా గాడర్స్ పైన సపోర్ట్ మార్చాలని చెప్పారు. జిడికె-2 ఇంక్లయిన్ లో కొత్త షెడ్ లో లాకర్స్ లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, లాకర్స్ ఏర్పాటు చేయాలని, పాత షెడ్ లో రేకులు మార్చి రూములు ఏర్పాటు లాకర్స్ సౌకర్యం కల్పించి కార్మికులకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఓసిపి-5లో కారు, మోటార్ సైకిల్ షెడ్‌లు లేక కార్మికులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవడంలో ఇబ్బందులు పడుతు న్నారని, కారు, మోటార్ సైకిల్ షేడ్స్ నిర్మించా లని చెప్పారు. జిడికి-11 ఇంక్లయిన్ లో సర్ఫేస్ నుంచి గడి లోపల 31 లెవెల్ వరకు రెండు మ్యాన్ రైడింగ్ సిస్టంలు మాత్రమే నడుస్తున్నా యని, గతంలో మూడు నడిచాయని, రిపేర్ లో ఉన్న సిస్టం ఆప్మేల్ కంపెనీకి పంపించి చాలా సంవత్సరాలు గడిచినా ఇంత వరకు రాలేదని, దీంతో కార్మికులు సకాలంలో పని స్థలాలకు వెళ్లలేకపోతున్నారని తెలిపారు. కార్మికుల కాలనీ లకు సరఫరా చేస్తున్న త్రాగు నీరు గోదావరి నది లో ప్రస్తుతం సరిపడా లేదని, రాబోయే వేసవిలో కార్మికుల కుటుంబాలకు ఇబ్బందులు తలెత్తకుం డా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకోవాలని నాయకులు సూచించారు. సి.ఎస్.పి-1 లో పాత బంకర్‌లను తొలగించా లని, వీటి వల్ల కార్మికులు విధులు నిర్వహించే సమయంలో సిమెంట్ పెచ్చులు పడుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. రామగుండం-1 ఏరియా సెక్టార్-1 లో 6 జోన్ లు, సెక్టార్-2 లో 4 జోన్ లలో సివిక్ విభాగంలో 208 మందికి గాను 168 మంది కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్ లుగా పనిచేస్తున్నారని, ప్రతిరోజు 20 మంది వరకు గైర్హాజరు కావడంతో ఉన్న వారిపై పరిపాలన పడుతుందని, కార్మికుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సెంట్రల్ సెక్రటరి కె.స్వామి, రంగు శ్రీనివాస్, అధికారులు డివి.రావు, ఆంజనేయులు, శివనారాయణ, చంద్ర శేఖర్, కిరణ్ బాబు, ధనలక్ష్మి బాయి, చిలుక శ్రీనివాస్, రమేష్, బీమా, వర ప్రసాద్, డివైసీఎంఓ అంబిక జితేందర్ సింగ్, శ్రావణ్ కుమార్, హన్మంత రావు, రాజేష్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ అధీనంలోకి విలీన గ్రామాలు

**- రికార్డులు స్వాధీనం**
**- గ్రామ పంచయతీలో పేరు మార్పు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నగరపాలక సంస్థ లో ప్రభుత్వం విలీనం చేసిన కొత్తపల్లి మున్సిపాలి టీతో పాటు బొమ్మకల్, చింత కుంట, మల్కాపూర్-లక్ష్మీపూర్, దుర్శేడ్ గ్రామాపంచాయితీలను నగరపాలక సంస్థ ఆదీనంలోకి తీస్కోవడం జరిగింది. బుధవారం రోజు నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ బొమ్మకల్ గ్రామపంచా యతిని సందర్శించారు. నియమించిన ప్రత్యేక అధికారులతో కలిసి క్షుణ్ణంగా అన్ని విభాగాల రికార్డులను స్వయంగా తనిఖీ చేసి... సీజ్ చేశారు. బొమ్మకల్ గ్రామపంచాయతి కి సంబంధించిన అన్ని రికార్డులను స్వాదీనం చేస్కున్నారు. బొమ్మకల్ గ్రామపంచాయతి బోర్డును నగరపాలక



సంస్థ వార్డు ఆఫీస్ పేరుతో మార్చడం జరిగింది. మరో వైపు కొత్తపల్లి మున్సిపాలిటీలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెం ట్ కమీషనర్ వేణుమాధవ్ అధికా రులతో కలిసి రికార్డులను స్వయం గా తనిఖీ చేసి పరిశీలించి... అన్ని విబాగాలకు సంబందించిన రీకార్డులను సీజ్ స్వాదీనం చేస్కున్నారు. మున్సి పాలిటీ బోర్డును నగరపాలక సంస్థ పేరు బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సంధ ర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ చింతకుంట, దుర్శెడ్, మల్కాపూర్- లక్ష్మీపూర్ గ్రామపంచాయతిల్లో కూడ నియమించిన ప్రత్యేక అధికారులు అన్ని రికార్డులను ప్రోఫార్మా ప్రకారం తనిఖీ చేసి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. 6వ తేది లోపే అన్ని గ్రామపంచాయతిల రికార్డు లను నగరపాలక సంస్థ స్వాదీనం చేస్కొని...కార్యాలయలకు నగరపాలక సంస్థ పేరుతో వార్డు ఆఫీసర్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మోహన్ భగవత్‌పై ఫిర్యాదు

**సూర్య కొడిమ్యాల**



ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యుఐ నాయకులు జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో బుదవారం ఫిర్యాదు చేశారు.మోహన్ భగవత్ రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగ భారత దేశం నిజమైన స్వాతంత్ర్యం అప్పుడే సాధించింది అనే వివాదాస్పద వ్యాఖ్య లు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానించడమే కాకుండా, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. ఆదివాసీలపై చేసిన దేశ వ్యతిరేకులు అనే వ్యాఖ్యలు వారి గౌరవానికి నష్టం కలిగిస్తూ మత అసహనాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని ఎన్ఎస్ యుఐ నాయకులు ఆరో పించారు.ఈ వ్యాఖ్యలపై భగవత్‌పై దేశద్రోహం విద్వేషాలను ప్రోత్సహించ డం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యల కింద కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగం జాతీయ సమగ్రతను కాపాడుకోవడం కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలబడి స్పందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ కొడిమ్యాల మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్, ఉపాధ్యక్షుడు చందు, పూడూ ర్ అధ్యక్షులు పెద్ది సాయి,సుల్తాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కవ్వం మధు,జిల్లా సెక్రటరీ నిఖిల్,,భరత్,వినయ్ తాళ్ళపల్లి, విష్ణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డీ, రాకేష్, బన్నీ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అజయ్,దోమకొండ ఉమేష్,బంధపెల్లి రాహుల్, అభి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండ లం లోని గ్రామపంచాయతి కార్యా లయం వద్ద బుదవారం కొడిమ్యా ల, కొండాపూర్, రామకిస్టాపూర్, చింతల్లపల్లి గ్రామాలకు చెందిన రైతుల నుండి వ్యవసాయ శాఖ అధికారు లు ఇప్పటి వరకు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోని వారి నుండి దర ఖాస్తులు స్వీకరించారు.నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు జిరా క్సు,బ్యాంక్ అకౌంట్ జిరాక్సులు, రైతు భరోసా దరఖాస్తు ఫారనికి జత చేసి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎఈవో ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈవొలు ప్రశాంత్, రాజేష్ పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని దేవికొండ గ్రామానికి చెందిన లింగం పల్లి నరసయ్య బతికేపల్లి వెటర్నరీ సెంటర్ విధులు నిర్వహిస్తు ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఉమ్మడి కరీంనగర్ పశు గణనా భివృద్ధి సంస్థ అవార్డు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేయగా అంబేద్కర్ సంఘ నాయకులు బుధవారం అవార్డు గ్రహీత నరసయ్యను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఆరెల్లి లక్ష్మీరాజాం, బాలే అంజయ్య, ఎమ్మార్పిస్ మండల అధ్యక్షులు అంజ య్య, మాజీ సర్పంచ్ ఆరెల్లి గంగయ్య,బొమ్మెన స్వామి,దీకొండ మహేందర్, చంటి బాబు, తడగొండ లక్ష్మణ్,తడగొండ శ్రీనివాస్,వడ్కాపురం అనిల్,రొట్ల లచ్చయ్య,కిరణ్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతి ష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డిని ఎంపిక చేయడంతో బుధవారం మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టి యు డబ్ల్యూ జే ఐజేయు) ఆద్వ ర్యంలో కార్యవర్గ సభ్యులు సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయిలో అందజేసే ప్రతిష్టాత్మక అవార్డుకు మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ హెూదాలో నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం గర్వంగా ఉందని. అవార్డు ప్రదానోత్సవం లో దేశ రాజధానిలో రాష్ట్రపతి నోట మెట్ పల్లి పేరు వినబడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమం లో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అద్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, కార్యవర్గ సభ్యులు సాజీత్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఎదుట పేరుకుపోయిన చెత్త

**- చెత్త కుప్పలో బీరు సీసాల ఖాళీ కాటన్**
**- అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా పాఠశాల**

**సూర్య బీర్పూర్**



విద్యాలయాలు దేవాలయాలతో సమానం అంటారు. అలాంటి విద్యాలయాలు అసాంఘీక కార్యక లాపాలకు అడ్డాగా మారుతు న్నాయి. వాటిని నియంత్రించాల్సిన అధికారులు తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులను చెడు వ్యసనాలకు పరోక్షం గా ఉపాధ్యాయులే ప్రోత్సహించినట్టు అనిపిస్తుందని పలువురు మండి పడుతున్నారు. బీర్పూర్ మండలంలోని నరసింహుల పల్లెలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ద్వారం వద్ద చెత్తా చెదారంతో నిండి పరిసరాలు అపరిశు భ్రంగా కనిపిస్తున్నాయి. అంతేగాకుండా అక్కడ బీరు సీసాల ఖాళీ పెట్టే పడి ఉండటంతో పాఠశాలలో అసాంఘీక కార్యకలాపాలు యదేచ్ఛగా కొనసాగు తున్నట్టు స్పష్టం అవుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై పాఠశాల హెచ్ ఎం, ఇంచార్జి ఎంఈవో నాగ భూషణంను వివరణ కోరగా చెత్తను శుభ్రం చేయించి పారిశుధ్యం పటిష్టంగా అమలు చేసేందుకు చర్య లు చెపడతామన్నారు. బీరు సీసాల ఖాళీ కాటన్ తమ దృష్టికి రాలేదన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి యువ రైతు మృతి

**- రామాజీపేటలో విషాదం**

**సూర్య,రాయికల్**





రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన యువ రైతు ఇద్దం నవీన్ రెడ్డి(27) అనే యువకుడు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన సంఘ టన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికుల కథ నం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.నవీన్ రెడ్డి తన కెజివిల్ ట్రాక్టర్ను తీసుకెల్లి రామాజీపేట,కుమ్మరిపెల్లి గ్రామాల మధ్య గల తన స్వంత భూమి లో వరి నాట్ల కోసం దున్ను తుండగా ట్రాక్టర్ బురదలో దిగబడింది.ట్రాక్టర్ కెజివిల్ ను బురద నుండి తీసే క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి నవీన్ మీద పడింది.దీంతో బురదలో కూరుకుపోయి నవీన్ ఊపిరాడక సంఘటన స్థలంలోనే మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు.మృతుడు నవీన్‌కు భార్య,ఐదేళ్లలోపు కుమారుడు,కూతురు ఉన్నారు. నవీన్ తండ్రి ఇటీవలనే మృతి చెందడంతో నవీన్ ఇంటికి పెద్ద దిక్కుగా ఉండగా,అతని మృతితో ఆ కుటుంబం కన్నీరు మున్నీరౌతున్నారు. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొండాపూర్ ఒడ్డాడ్ రహదారి బ్రిడ్జి మంజూరు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామ చెరువు మత్తడి దగ్గర బ్రిడ్జి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 7కోట్లు నిధులను మంజూరు చేసిన సంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చిత్రపటానికి బుధవారం రోజు కొండాపూర్ గ్రామ ప్రజలు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి, బీమారం మండల ప్రెసిడెం ట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ లు,కొండాపూర్ గ్రామ శాఖ ప్రెసిడెంట్ ముస్కెం జలంధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# 40 శాతం ఫిట్మెంట్తో పిఆర్సి అమలుపరచాలి

## - తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెండింగ్‌లో ఉన్న డిఏ లను ప్రకటించడంతో పాటు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 40శాతం ఫిట్మెంట్ ప్రకటించి పీఆర్సీ అమలుపరచాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా శాఖ అధ్యక్షులు కనుమల్ల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని అన్నారు. జూలై 2023 నుండి అమలు కావలసిన పీఆర్సీ ప్రకటన ఇప్పటికే 18 మాసాలు ఆలస్యం అయిందని వెంటనే పిఆర్సి కమిటీ ద్వారా నివేదికను తెప్పించుకుని ఫిట్మెంట్ ప్రకటించాలని కోరారు. ఆదర్శ పాఠశాలలను పాఠశాల విద్యా డైరెక్టరేట్ లో విలీనం చేస్తూ 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లింపు చేయాలని అన్నారు. అన్ని కేజీబీవీ పాఠశాలల్లో మెంటర్లను నియమించాలని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ద్వారా అన్ని రకాల కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో ఆమోదించేలా నగదురహిత చికిత్స విధానాన్ని అమలు పరచాలని అన్నారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని సమస్యను పరిష్కరించి వెంటనే మండల విద్యాధికారులుగా, జూనియర్ లెక్చరర్లుగా మరియు డైట్ లెక్చరర్లుగా అప్గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలుపరచడానికి ముందు అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు స్వీకరించాలని కోరారు. 317జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరూ భవిష్యత్తులో తమ సొంత జిల్లాకు వచ్చే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న స్పౌజ్ ఉపాధ్యాయులను కూడా వారు కోరుకున్న విధంగా బదిలీ చేయాలని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు సంబంధించి అన్ని రకాల బెనిఫిట్స్ను వారి రిటైర్మెంట్ తో పాటు చెల్లించాలని, అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న టీఎస్జిఎల్ఐ,సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. సమావేశ అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి మాధవితో కలిసి పెద్దపెల్లి జిల్లా శాఖ రూపొందించిన కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సమస్యలను జిల్లా విద్యాశాఖ దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారం కోసం జిల్లశాఖ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కనుమల్ల రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.డి.మన్సూర్‌తో పాటు కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంప చంద్రశేఖర్, చిట్యాల ఈశ్వరయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుల్ల రాజేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొల్ల లక్ష్మారెడ్డి, యం.గట్టయ్య, కల్వల మహిపాల్ రెడ్డి, ఏ.రజిత, జిల్లా ఉపాధ్యక్షులు కె.లక్ష్మణ్, యం.జయపాల్ రెడ్డి, యం. వేణుసాగర్, డి.సంతోష్,యన్.సత్యనారయణ, కె.అంజయ్య, డి.స్వప్న, యస్.అమరేందర్, డి.సంతోష్,జిల్లా కార్యదర్శులు యం.సత్యనారాయణరెడ్డి, యం.డి.జలీల్ పాషా, డి.ప్రసాద్, సిహెచ్.గణేష్, శంకర్, వంగల తిరుపతి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో పట్టభద్రులు 13,217 మంది, టీచర్లు 630 మంది

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం పట్టభద్రుల ఓట్లు 13217 కాగా, టీచర్ల ఓట్లు 630. బుధవారం పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ పచ్చజెండా ఊపడంతో ఏడు ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల వేడి మొదలైంది. కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంలో ముఖ్యమైన జిల్లాగా పేరుపొందిన కరీంనగర్ జిల్లాలో మొత్తం పట్టభద్రులు 70 వేల 560 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. హుజురాబాద్ డివిజన్లో 17,089 ఓటర్లు నమోదు కాగా, హుజురాబాద్ మండలంలో 4679 మంది, జమ్మికుంట మండలంలో 3080 మంది, వీణవంక మండలంలో 2160 మంది, ఇల్లందకుంట మండలంలో 1161 మంది, శంకరపట్నం మండలంలో 1963 మంది, కమలాపూర్ మండలంలో 2137 మంది పట్టభద్రులు డిసెంబర్ నెలాఖరు వరకు నమోదయ్యారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఉపాధ్యాయ ఓటర్లుగా కరీంనగర్ జిల్లాలో 4194 మంది ఓటర్లుగా నమోదు చేసుకోగా హుజురాబాద్ నియోజకవర్గంలో 630 మంది నమోదయ్యారు హుజురాబాద్ మండలంలో 274 మంది, జమ్మికుంట మండలంలో 203 మంది, వీణవంక మండలంలో 40 మంది, సైదాపూర్ మండలంలో 54 మంది, ఇల్లంతకుంట మండలంలో 36 మంది, శంకరపట్నం మండలంలో 48 మంది, కమలాపూర్ మండలంలో 77 మంది, టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. పట్టభద్రుల టీచర్ల ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి మరొక రెండు రోజులు ఎన్నికల కమిషన్ గడువు విధించింది. నిబంధనల ప్రకారం గడువు ముగిసిన తర్వాత ఏడవ తేదీన చివరి ఓటర్ల జాబితా ఎన్నికల సంఘం విడుదల చేస్తుంది.

# మల్యాల ఆల్ఫోర్స్ (ఎన్ ఎస్ వి) క్రీడాకారులకు సన్మానం

## - అభినంధించిన ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**సూర్య మల్యాల**



జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం రోజున మల్యాల ఆల్ఫోర్స్ (ఎన్ ఎస్ వి) పాఠశాలకు చెందిన విద్యార్థినులు పి.అక్షయ, ఎం. షర్మిలను ఘనంగా సన్మానించగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ సి ఎం కప్ కరాటే & కిక్ - బాక్సింగ్ లో జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి లలో ప్రతిభ కనబర్చగా వారిని సన్మానించారని విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో శిక్షణ పొంది పోటీల్లో పాల్గొనటం ద్వారా విశిష్ట లాభాలు ఉంటాయని మా విద్యా సంస్థల్లో విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలకు ఎంపిక చేయటమే కాకుండా అందులో విజయాలు సాధించే విధంగా శిక్షణ ఇప్పించి ప్రోత్సహిస్తున్నామని అన్నారు.జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్, డి ఈ ఓ రాము, జిల్లా సంక్షేమ అధికారులు డాక్టర్ నరేష్, రాజ్ కుమార్, కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోచ్ మద్రిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొంటున్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గల పోచమ్మ గుడి వద్ద గంజాయి అమ్ముతున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపారు. ఎస్ఐ పెట్టం చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు రామగిరి ఎస్సై పి.చంద్రకుమార్ మరియు సిబ్బందితో యుక్తంగా బుధవారం ఉదయం 10:30 గంటలకు కలవచర్ల గ్రామానికి చెందిన చిప్పకుర్తి అజిత్ అనునతడు పెద్దపల్లి నుండి వచ్చిన పెంచాల సాయికృష్ణ, సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన దేవర్నేని సుమంత్ అను వారిద్దరికీ గంజాయి అమ్ముతుండగా పెంచాల సాయి కృష్ణ మరియు దేవరనేని సుమంత్ ఇద్దరిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కలవచర్ల గ్రామానికి చెందిన చిప్పకుర్తి అజిత్ పోలీసులను చూసి పారిపోయాడని, ఇట్టి సంఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 30 గ్రాముల గంజాయి, బైకు, మొబైల్ ఫోన్ ల స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

### చెరువులు, కుంటలకు హద్దులు

## నిర్ణయించాలని తహశీల్దార్‌కు వినతి

**- కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్**

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని చెరువులు, కుంటలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ అదేశాలు మేరకు హద్దులు నిర్ణయించి కబ్జాలు కాకుండా కట్టడి చేయాలని కోరుతూ కోరుట్ల తహశీల్దార్ ఇట్యాల వెంకట కిషన్ ను కోరినట్లు కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, డాక్టర్ పేట భాస్కర్ లు తెలిపారు.బుధవారం కోరుట్ల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ను కలిసిన ఫోరమ్ నాయకులు మాట్లాడుతూ చెరువులు కుంటలు కబ్జా దారుల కబంధ హస్తాల్లో బంది అయిన వాటిని కాపాడి వాటికి హద్దులు నిర్ణయించి పట్టణ ప్రజలకు, గంగపుత్రులకు న్యాయం చేయాలని కోరుతూ గతంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు చేసిన పిర్యాదు మేరకు రెవెన్యూశాఖ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు వెంటనే హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ అదేశాలు జారీ చేసిన లేటర్‌ను తహశీల్దార్‌కు అందించినట్లు ఫోరమ్ నాయకులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్‌లు పేర్కొన్నారు. వారి వెంట నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎస్ రాజయ్యలు వున్నారు.

## ఉరి వేసుకుని సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి దాయాకి శ్రీనివాస్(56) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపారు.సెంటినరీ కాలనీలోని ఎస్టి 2-551 క్వార్టర్‌లో నివాసం ఉంటున్న దాయాకి శ్రీనివాస్ గత ఆరు నెలల నుండి కడుపునొప్పి, అనారోగ్య సమస్యలతో బాధపడుచున్నాడని, ఆస్పత్రిలో ట్రీట్మెంట్ చేయించుకున్న బాగుపడక పోవడం వలన మనస్థాపానికి గురై తన క్వార్టర్‌లో రేకుల షెడ్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. మృతుని పెద్ద కూతురు దాయాకి అలియాస్ వైద్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పేద విద్యార్థినిలకు సైకిళ్ళు పంపిణీ

**సూర్య, చొప్పదండి**



లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం చేతుల మీదుగా పేద విద్యార్థినిలకు వారికి 3 సైకిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి పర్మనెంట్ ప్రాజెక్టు అయిన ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ద్వారా పేద విద్యార్థినీ విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం మాట్లాడుతూ లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ద్వారా భవిష్యత్తు లో మరిన్ని ఉత్తమమైన, పేద విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన సహాయం చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం,అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం తదితరులు పాల్గొన్నారు.

## అవకాశవాద రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

**సూర్య, చొప్పదండి**



రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలకు కాంగ్రెస్ కేరాఫ్ అడ్రస్ గా మారిందని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో బుధవారం చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది మరణాలకు కారణమైన నక్సల్ భావజలమైన గద్దర్ పద్మశ్రీ ఎలా ఇస్తామని ప్రశ్నించిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైనది కాదని అన్నారు, పద్మశ్రీ పురస్కారాలు ఎవరికి ఇవ్వాలో చెప్తే తెలుసుకునే పరిస్థితుల్లో బిజెపి లేదన్నారు.సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, నాయకులు బత్తినీ ప్రశాంత్, మంచికట్ల మల్లేశ్, చల్ల అనూష్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్ పాల్గొన్నారు.

# ఆర్జీ-2 ఏరియాలో నిర్మాణాత్మక కమిటీ సభ్యులతో జిఎం సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం నిర్మాణాత్మక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆర్జీ -2 ఏరియాలో నెలకొన్న పలు సమస్యలను నిర్మాణాత్మక కమిటీ సభ్యులు జిఎం దృష్టికి తీసుకువచ్చి చర్చించడం జరిగింది. ఈపి సీనియర్ మెకానిక్, ఈపి సీనియర్ ఎలక్ట్రీషియన్, ఈపి ఆపరేటర్ ఖాళీలను త్వరగా భర్తీ చేయాలనీ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో సిహెచ్ పి లో ఫైర్,డస్ట్ ను నివారించుటకు పాండ్స్ ను ఏర్పాటు చేయవలెనని, 6 సిహెచ్ పి లో జిఎల్ బంకర్ లో ఫ్యాన్ కెపాసిటీ ని పెంచవలెనని, ఫ్లో-ఫీడర్ లో సంపు డ్రైన్ లైన్ ను క్లీన్ చేయాలనీ, జిఎం ఆఫీస్ లో వాహనాలకు అనుగుణంగా పార్కింగ్ షెడ్ ను ఏర్పాటు చేయాలనీ, జిఎం ఆఫీస్ యందు మహిళా ఉద్యోగులకు క్రెష్ ను ఏర్పాటు చేయవలెనని, ఆర్జీ-2 వర్క్ షాప్ లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ మరియు జనరల్ మజ్దూర్ ఖాళీలను త్వరగా భర్తీ చేసి, ప్రతి సబ్ స్టేషన్ లో ఎలక్ట్రిషియన్ ను తప్పనిసరిగా నియమించాలని, ఏరియా వర్క్ షాప్ లో కోవిడ్-19 కి ముందు మాదిరిగా ప్లే-డే లను పెంచాలని, కాలనీ,పోతన కాలనీ లో నెలకొన్న మంచి నీటి సమస్యను త్వరగా పరిష్కరించి ప్రతి క్వార్టర్ కి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, కాలనీలో, పోతన కాలనీ లో ఉన్న క్వార్టర్స్ యొక్క డ్రైనేజ్ ల క్లీన్



చేయించాలని, చాలా కాలంగా ఏరియాలో పెండింగ్ ఉన్న ప్రమోషన్లు త్వరగా ఇప్పించాలని, జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ లో ఉన్న ఖాళీలను త్వరగా భర్తీ చేసి పెండింగ్ సమస్యల ను త్వరగా పరిష్కరించాలని, ఈపిఆర్ కరెక్షన్, హెచ్ బిఎల్ఐఆర్ఎస్ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, ఫిబ్రవరి & మార్చి అట్సెంట్ లేకుండా విధులకు హాజరు అయిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాల ని, 2018 నుండి 2022 వరకు ఐటీ రిటర్న్ కి సంబంధించిన అవుట్ స్టాండింగ్ పెండింగ్ లను క్లియర్ చేయాలని, కులగణన విధులకు హాజరైన ఆర్జీ-2 ఉద్యోగులకు పెండింగ్ ఉన్న ట్రాన్స్పోర్ట్ అలవెన్సులను వెంటనే చెల్లించాలని తెలిపారు. కృషి భవన్ లో ఆపరేటర్స్ కోసం రెస్ట్ షెల్టర్ ను నిర్మించాలని, పార్కింగ్ యార్డ్ 60, 100 టన్ డంపర్స్ వ్యూ పాయింట్ వద్ద ఏర్పాటు చేయాలని, బ్లాస్టింగ్ సెక్షన్ వాళ్ళను పీస్ వర్కర్స్ గా పరిగణలోకి తీసుకుని ఇన్సెంటివ్ కల్పించాలని, ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో ఉన్న ప్రతి సెక్షన్ లో మ్యాన్ పవర్ పెంచాలని, అందుకు వకీల్ పల్లి మైన్ ఉద్యోగులను తీసుకోవాలని, డిప్యుటేషన్ పై 100 వర్కర్స్ ను తీసుకోవాలని, వకీల్ పల్లి మైన్ నుండి 8 ఇంక్లైన్ కాలనీ వరకు, కాలని నుండి ఓసీపీ-3 ప్రాజెక్ట్ వరకు, ఓల్డ్ సైట్ ఆఫీస్ నుంచి సిహెచ్ పి వరకు ఉన్న రోడ్డులను మరమ్మత్తు చేయించాలని, అలాగే ఇంటర్నల్ రోడ్స్ ని కూడా మరమత్తు చేయిం చాలని, 7 ఎల్ఈపి రోడ్డు కూడా మరమ్మత్తులు చేయాలని తెలిపారు. గుర్తింపు సంఘం నిర్మాణాత్మక కమిటీ సభ్యులు తెలియజేసిన సమస్యలను, ఏరియాలలో నిర్ణయం తీసుకునే సమస్యలను సంభందిత అధికారులకు పూర్తి చేయడం జరుగుతుందని, కార్పొరేట్ ఉన్నత స్థాయి అధికారుల అనుమతులు, పరిష్కార సాధ్యాసాధ్యాలు పరిజ్ఞానలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. అలాగే నిర్మాణాత్మక కమిటి సమావేశం లోనే కాకుండా ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో నిర్మాణాత్మక కమిటీ సభ్యులు కె.రాజరత్నం, బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, బి.శ్యాంసన్, జి.సాంబశివ రావు, ఏ.రవికుమార్, మామిడి మహేందర్, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి సుంకర మధుసూదన్, వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, అఫిషి యేటింగ్ ఎస్ఓటు జిఎం & ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం (స్టోర్స్) సుజన్ మెహ్రా, సివిల్ డిజిఎం ధనుంజయ, వర్క్ షాప్ డిజిఎం ఎర్రన్న, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఐఈడీ డిజిఎం మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య, హుజురాబాద్**



దేశద్రోహులకు వంత పాడుతున్న కాంగ్రెస్ విధానాలు సరికావని, ప్రజల ను మోసం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి నాయకులు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది పోలీసు లను, జాతీయవాదులను చంపిన నరహంతక నక్సలైట్లకు మద్దతుగా పాటలు పాడిన గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఎందుకు ఇవ్వాలని అన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వ్యవస్థలో పనిచేసి ఎంతో మంది యువకు లను అడవుల బాట పట్టించిన గద్దర్ ఎందరో తల్లుల కడుపు కోతకు కారణమయ్యాడని అన్నారు. ఎప్పుడూ దేశ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే శక్తులకు వంతపాడడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని అన్నారు. మందకృష్ణ కు పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడటం లేదని అన్నారు. ఎన్నికలైన ఏడాది తర్వాత ప్రజల్ని ఇంకా మోసం చేస్తుందని, మండలానికి ఒక్క ఊరిలోనే పథకాలు అని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని, కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు హామీలను అమలు చేయడంలో విఫలమైందని, నాలుగు గ్యారెంటీలను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్ వైఖరి సరికాదన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గ్రహించి వారిని తరిమికొట్టే రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, నాయకులు కొలిపాక శ్రీనివాస్, నాంపల్లి సుమన్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, తూముల శ్రీనివాస్, యాళ్ళ సంజీవ రెడ్డి, పోతుల సంజీవ్, గంట సంపత్, పుల్లూరి శ్రీకాంత్, పల్లెని దేవేందర్ రావు, గుర్రం సంతోష్, కుసుమ సమ్మయ్య, తేలుకుంట్ల శ్రీనివాస్, మాడిశెట్టి చందర్, ఆవుల సదయ్య, తాళ్లపల్లి దేవేంద్ర, మాటూరి స్వర్ణలత, కెక్కెర్ల రేణుక, యాట రాజేష్, పల్లె వీరయ్య, హ్రుతిక్, మొలుగూరి రాజు, చెత్తార్ సింగ్, కార్తీక్, రాపాక రాజు, నీలం రవీందర్, గంధం అనిల్, తాళ్లపల్లి హరీష్, మండల నాయకులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి, నరేడ్ల చైతన్య రెడ్డి, మండల సాయిబాబా, చిదురాల రాణి రెడ్డి, కొన్ని ప్రవీణ్, ప్రసన్న రెడ్డి, పూర్ణచందర్, తాళ్లపల్లి శ్రీనివాస్, గణేష్, ప్రశాంత్ బైరెడ్డి, సంపత్ రెడ్డి, బంటు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చిత్రపటాలకు దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. దళితులకు దళిత బంధు ప్రవేశపెట్టి రెండో విడత నిధులు ఇవ్వకుండా జాప్యం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత దళిత బంధు రెండో విడత నిధుల కోసం దళితులంతా కలిసి నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు వద్దకు వెళ్లగా వారు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్తో చర్చించి ఇట్టి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ఇట్టి నిధులు మంజూరు ఇప్పించడం జరిగింది. అనంతరం దళిత సోదరులు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, మహంకాళి రమేష్, కండె మహేందర్లు మాట్లా డుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల కంటే ముందు దళిత బంధు నిధులను ఆపిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని, కాంగ్రెస్ ప్రభు త్వం దళితుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ వారి నిధులు విడుదలకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు మహంకాళి రమేష్, గాజుల కుమార్, అంబాల శాంత న్, గాజుల ప్రవీణ్, వడ్డేపల్లి అమోల్, కండే మహేందర్, గాజుల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ వడ్డేపల్లి కొమురయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, పోతరవేన సతీష్, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, నాగిడి రాంరెడ్డి, దాసరపు శంకర్, సంపత్, దాసరపు ఎల్లయ్య, కండె ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వాణిదేవిని కలిసిన పివి సేవా సమితి నాయకులు

**సూర్య, హుజురాబాద్**

పివి విగ్రహ ఏర్పాటు కోసం మాజీ ప్రధాని స్వర్గీయ పివి కుమార్తె పివి వాణి దేవిని మంగళవారం హైదరాబాద్ లో పివి సేవా సమితి నాయకులు తూము వెంకట్ రెడ్డి, బత్తుల మనోజ్ కుమార్లు కలిశారు. ఈ సంద ర్భంగా పివి సేవా సమితి పేరుతో వారు చేస్తున్న కార్యక్రమాలను వివరిం చారు. త్వరలోనే పివి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు, దానికి సహకారం అందించాలని ఆమెను వారు కోరారు. తన సహాయ సహకారాలు ఉంటాయని ఆమె హామీ ఇచ్చారు.

## గ్రామాల్లో ఉండలేక పోతున్నాం అంటూ ఎంపిడిఓ కి వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెం ట్లు ఎంపీడీవోను కలిసి, మేము గ్రామాల్లో ఉండలేక పోతున్నామని, తమను ఉపాధి కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో మమ్ములను ఎందుకు ఎంపిక చేయలేదని ఎక్కడ కనబడితే అక్కడ దూషిస్తున్నారని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ మీకు ఇష్టమైన వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేశారని,మేము కూడా ఉపాధిహామీ కూలీకి వచ్చామని,ఎందుకు తమను ఎంపిక చేయలేదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ గోడును వెళ్ళబోసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసి గుంట వ్యవసాయ భూమిలేని నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులను గ్రామీణాభివృద్ధి శాఖ ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేశారని,ఫీల్డ్ అసిస్టెంట్లు,మేట్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లను,మేట్లను ఎవరైనా దూషిం చిన ఇబ్బందులకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామ ని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు భూక్యా తిరుపతి,మహమ్మద్ నజీర్,కనికరపు లక్ష్మణ్, మామిడి పెల్లి మహేష్,మల్లేశం,శ్రీనివాస్,నర్సయ్య, తిరుపతి,రవి పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలి

**సూర్య మెట్పల్లి**



పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డిని రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలని కనకం వంశీ,దళిత సంక్షేమ సంఘం దళిత విద్యార్థి సంఘం నాయకులు కోరారు. మెట్పల్లి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగుపరిచి ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధం గా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డి కి ఉన్నదని భవిష్యత్తులో నరేందర్ రెడ్డి ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు విశ్వవిద్యాల యంలో విద్యావ్యవస్థ మెరుగుపరచడానికి కృషి చేస్తాడని తెలిపారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని పేద విద్యార్థులకు మధ్యతరగతి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్కారానికి విద్యను అందించడమే తన మొదటి ప్రాధాన్యమని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించాలంటే రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 2 లక్షల మెజార్టీతో గెలిపించాల ని కనకం వంశీ తెలిపారు ఇట్టి సమావేశంలో డిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు మీసాలు, అంజయ్య, విద్యార్థి నాయకులు మగ్గిడి సురేష్, మగ్గిడి శ్రీహర్ష పాల్గొన్నారు.

## అనాధాశ్రమానికి చేయూతను అందించిన శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్

**సూర్య,రాయికల్**




రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్వుడ్ పాఠశాలకు చెందిన మూడవ తరగతి నుండి 8వ తరగతికి చెందిన విద్యార్థులు అందరూ ఒక్కటిగా ఏకమై మొత్తం 16100 గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఎండి హెచ్ డబ్ల్యు ఎస్ అర్ఫన్స్ హెూమ్ అనాధ పిల్లల ఆశ్రమానికి విరాళంగా అందించారు. ఈ సంద ర్భంగా ఒకరికి సహాయం చేస్తే ఆ సహాయం మళ్ళీ మనకు తిరిగి చేరు తుందనేమో అనుకున్నారేమో ఆ స్కూలు పిల్లలంతా కలిసి ఒక్కొక్క రూపా యి పోగు చేసి తల్లి తండ్రులేని అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం చేయడం శుభ పరిణామని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి,డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మా స్టర్ రాజేష్.ఉపాధ్యాయులు,ఉపాధ్యాయుని,పిల్లలు పాల్గొన్నారు.

## మాజీ చైర్ పర్సన్, కౌన్సిలర్లకు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, మాజీ కౌన్సిలర్లకు, ఉత్తమ జవాన్ లను బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వారిని శాలువాలతో ఘనంగా సత్క రించారు. వాకర్స్ అసోసియేషన్లో సభ్యులైన వీరు సంఘానికి మైదానానికి చేసిన సేవలకు గుర్తింపుగా సన్మానం చేసినట్లు వారు తెలిపారు.

